**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక



**రిపోర్టర్లు కావలెను**

పామూమ్యడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మొతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గోండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 105 ఎడిటర్ :పెనుగొండ సతీష్ బుధవారం 3 డిసెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00





# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది



- తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ
- గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన

(ఆకాంక్ష న్యూస్)

కొత్తగూడెం, డిసెంబర్ 2 : ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వలంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని

2 లో




# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు



- నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు
- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 : కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ,

2 లో

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

- అవసరమైతే మూడు షిప్టుల్లో పనులు చేయండి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు
- వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 :తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే మూడు షిప్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి

2 లో

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఆరా

## - వార్ రూమ్‌ను సందర్శించిన భట్టి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 : ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్' ను మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపుదిద్దుకునే ఈ కీలక కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పురోగతితో పాటు ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై భట్టి విక్రమార్క వివరంగా చర్చించారు. సమ్మిట్ విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటైన పలు కమిటీల పనితీరు, బాధ్యతలు, ఇప్పటి వరకు

2 లో

హిల్ట్ పాలసీపై

# బిఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 : గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు

2 లో

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

- లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్
- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,డిసెంబర్ 2 : ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్

2 లో

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

## - తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 : హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడిపోవడంతోపాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు గత మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు.

2 లో

# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

## - కలుషితాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

(ఆకాంక్ష న్యూస్)

జోగులాంబ గద్వాల,డిసెంబర్ 2 : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు.

2 లో

# హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి

- కీలు బొమ్మల్లా రామచందర్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 2 :హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి నడుస్తోందని, తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి

2 లో

# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది




మొదటిపేజీ తరువాయి

అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

మొదటిపేజీ తరువాయి

శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

## శబరిమలకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైళ్లు

మొదటిపేజీ తరువాయి

దక్షిణ మధ్య రైల్వే నుంచి నడవనున్న సిర్పూర్ కాగజ్ నగర్ -కొల్లం జంక్షన్ (రైలు నం. 07117), చర్లపల్లి -కొల్లం జంక్షన్ (07119), చర్లపల్లి -కొల్లం జంక్షన్ (07121), హుజూర్ సాహిబ్ నాందేడ్ - కొల్లం (07123) రైళ్లకు బుధవారం (డిసెంబర్ 3) నుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభం కానుంది. ఈ నాలుగు రైళ్లకు ఉదయం 8గంటల నుంచి టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఆరా

మొదటిపేజీ తరువాయి

పూర్తయిన వర్క్ ఎలోపై అధికారులతో సమీక్షించారు. ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, వేదిక, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్, ప్రోగ్రామ్ నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్, కమ్యూనికేషన్, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ వంటి కీలక విభాగాల కమిటీ అధ్యక్షులు, టీమ్ సభ్యులతో ప్రత్యేక భేటీలు నిర్వహించిన డిప్యూటీ సీఎం, ప్రతి విభాగంలో జరుగుతున్న పనిని విడివిడిగా సమీక్షించారు. సమీక్ష తర్వాత వార్ రూమ్‌లో పనిచేస్తున్న ప్రతి బృంద సభ్యుల వద్దకు స్వయంగా వెళ్లి, జరుగుతున్న పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతి ఏర్పాట్లు వంటి విషయాలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం, నాణ్యత, స్పష్టతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి గత కొన్ని రోజులుగా వరుసగా వార్ రూమ్‌కు వచ్చి, విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై విచారణలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. రేపటి నుంచే రాష్ట్ర మంత్రులూ వార్ రూమ్‌ను సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

మొదటిపేజీ తరువాయి

వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదోఒక చోటచిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని, జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

మొదటిపేజీ తరువాయి

ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి

కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు.తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాననిక్లారిటీ ఇచ్చారు.అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్‌రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగాకవిత కూడా హరీష్‌రావు బీజేపీ నేతలతో టచ్‌లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే.మరి త్వరలోతెలంగాణ రాజకీయాల్లో కీలకపరిమాణాలు జరుగుతా యని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.




# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి

సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్దరించే పక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడించారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజలకి మంచిది, ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు కట్టెలు పెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాలని కార్యకర్తలకు హితబోధ చేశారు.తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకంగా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

### - ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం - దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్ - అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 : పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ కూడా చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

## పవన్ జీ క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.




# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### - డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లిటౌన్,డిసెంబర్– 02(ఆకాంక్ష) : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి ,ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చెయ్యాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లిటౌన్. డిసెంబర్ 02(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యం కావాలని నాయకులు%–%కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన నిర్వహించారు.తాజా రాజకీయ పరిణామాలు, ప్రజలు ఇచ్చే స్పందన, గ్రామస్థాయి ఓటర్ల అభిప్రాయాలు, ఎదురవుతున్న సవాళ్లను పరిశీలించి ప్రతి బూత్ కమిటీ తమ బాధ్యతలను మరింత చురుకుగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల మధ్యకి చేరి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను విస్తృతంగా వివరించాలని, గ్రామాలు%–%వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏకతాటిపై పనిచేయాలని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో చిన్న చిన్న పొరపాట్లు కూడా ప్రభావం చూపుతాయని, అందుకే ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక స్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి పరిష్కార మార్గాలను ప్రజలకు వివరించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు.ఈ సందర్భంలో పలువురు నాయకులతో కూడా మాట్లాడి, పెద్దపల్లి మండలంలో పార్టీ బలోపేతం, ఓటర్ల చేరిక, ప్రచార విధానాలు, ఇంటింటికీ చేరే కార్యక్రమాలపై అభిప్రాయాలు తెలిపినట్లు సమాచారం. పార్టీ పట్ల కార్యకర్తల్లో మంచి ఉత్సాహం కనిపించడం ఎన్నికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, యువకార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



గోదావరిఖని. డిసెంబర్ 2 (ఆకాంక్ష) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ జిల్లా నాయకులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు తీవ్ర స్థాయిలో స్పందించారు.ఈ నేపథ్యంలో సీఐటీయూ అనుబంధ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ కమిటీ సమావేశం కిషన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.రాష్ట్ర 5వ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, కార్యదర్శి ఎ.ముత్యం రావులు మాట్లాడుతూ... ఇటువంటి మహాసభల ద్వారా కార్మికుల సమస్యలు,వారు ఎదుర్కొంటున్న అన్యాయం, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతికూల విధానాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మెదక్ జిల్లా కేంద్రంలో జరిగే సీఐటీయూ రాష్ట్ర 5వ మహా సభలకు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ హేమలత, బి.వి. రాఘవులు, ఎం.సాయిబాబు, తదితర ప్రముఖ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వివరించారు.మొదటి రోజు భారీ కార్మిక ప్రదర్శన, అనంతరం బహిరంగ సభతో మహాసభలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మండిపడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నలుగురు లేబర్ కోడ్లు కార్మికాల హక్కులను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. ఇంతకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన 282 జీ.ఓ. ద్వారా 8 గంటల పని సమయాన్ని 10 గంటలకు పెంచడం కార్మికులపై అన్యాయమని పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం కమిషనర్‌కి పెండింగ్ సమస్యలపై వినతిపత్రం ఇచ్చినా ఇప్పటి వరకు పరిష్కారం లభించక పోవడం దురదృష్టకరమని, వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ప్రారంభించక తప్పదని హెచ్చరించారు.ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులు, వేతనాలు, భద్రత, సంక్షేమ అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ముమ్మరం చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో రమణ, సమ్మక్క, రామలక్ష్మీ, రవీందర్, సారయ్య, శోభన్, సాగర్, శేఖర్, సంతోష్, ప్రతాప్, ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ అంగన్వాడీ సెంటర్‌కు మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం




నాగర్‌కర్నూల్. డిసెంబర్ 02(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యాల పెంపు దిశగా సమాజహిత భావంతో ముందుకు వచ్చి మిత్ర ఫౌండేషన్ చేసిన సహాయం అక్కడి స్థానికులను ఎంతో ఆకట్టుకుంది. పార్థసారథి థియేటర్ పక్కనే ఉన్న ఈ అంగన్వాడీ కేంద్రానికి పిల్లలు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండే విధంగా కొత్త కుర్చీలు, భోజనానికి అనువైన ప్లేట్స్ ను అందజేయడం ద్వారా ఫౌండేషన్ తమ సామాజిక బాధ్యతను మరోసారి ప్రదర్శించింది.కల్వకుర్తి పట్టణంలో పెరుగుతున్న జనాభాతో పాటు అంగన్వాడీలపై ఆధారపడే చిన్నారుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్నారులు కూర్చునే చోటు తక్కువగా ఉండడం, పాత సామగ్రి వాడకానికి అనర్హమవడం వంటి సమస్యల కారణంగా అంగన్వాడీ కార్యకర్తలు పలుమార్లు ఇబ్బంది పడ్డ విషయాన్ని స్థానికులు పలువురు గుర్తుచేసుకున్నారు.ఈ విభాగాల్లో లోపాలను పూరించేందుకు మిత్ర ఫౌండేషన్ ముందడుగు వేసిన తీరు అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.కొత్తగా అందించిన పిల్లల కుర్చీలు చిన్నారుల ఎత్తు, శరీర తీరుకు అనుగుణంగా ఉండటం, భోజనానికి అందించిన ప్లేట్లు శుభ్రత మరియు వాడకానికి అనువుగా ఉండటం వంటి అంశాలు అంగన్వాడీ సిబ్బందిని సంతోషపరిచాయి. చిన్నారులు పాఠాలు నేర్చుకునేటప్పుడు సరైన కూర్చోవడం ఆరోగ్యపరంగానూ, విద్యపై దృష్టి కేంద్రీకరించడానికీ ముఖ్యమని అధికారులు పలుమార్లు సూచించిన సందర్భంలో ఈ సహాయం ఎంతో కీలకంగా మారనుంది.అంగన్వాడీ కేంద్రానికి చేరుకున్న ఫౌండేషన్ సభ్యులు పిల్లలతో మాటలాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. “చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం మేము చేస్తున్న సహాయం ఒక చిన్న అడుగు మాత్రమే. పిల్లల కోసం నాణ్యమైన సదుపాయాలు అందించడంలో మేము ఎల్లప్పుడూ ముందుంటాం” అని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, స్థానిక పెద్దలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని మిత్ర ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరానగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ రోజువారీగా పలు పేద కుటుంబాల చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్యా శిక్షణ అందిస్తున్నది. ఇటువంటి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. ఇటీవల ఈ కేంద్రంలో చిన్నారుల సంఖ్య పెరగడంతో కొన్ని సదుపాయాలు తక్కువైపోయినట్లు అంగన్వాడీ సిబ్బంది ముందుగా తెలిపిన విషయం తెలిసిందే.మిత్ర ఫౌండేషన్ అందించిన సామాగ్రి చిన్నారుల రోజువారీ కార్యక్రమాలను మరింత సౌకర్యవంతం చేస్తుందని సిబ్బంది అభిప్రాయపడ్డారు. పిల్లలు కూర్చునే విధానంలో మార్పు రావడం, భోజన సమయంలో శుభ్రత మెరుగుపడడం వంటి అంశాలు తల్లిదండ్రుల్లో సంతోషం కలిగించాయి. కేంద్రాన్ని సందర్శించిన స్థానికులు కూడా ఫౌండేషన్ చేసిన సేవను ప్రశంసించారు. ఒక సామాజిక బాధ్యతగా చిన్నారుల అభివృద్ధికి సహకరించడం ద్వారా సంస్థలు, వ్యక్తులు ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# పెద్దలు పెళ్లికి అంగీకరించక పోవడంతో ప్రేమ జంట ఆత్మహత్య

### - రంగారెడ్డి జిల్లా కొత్తూరులో విషాద ఘటన





రంగారెడ్డి. డిసెంబర్ 02(ఆకాంక్ష) : రంగారెడ్డి జిల్లా కొత్తూరులో చోటు చేసుకున్న హృదయవిదారక ఘటన స్థానికులను కలిచి వేసింది. ఓ యువతి, యువకుడు ప్రేమించుకున్నా పెద్దలు అంగీకరించక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇద్దరూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. బిహార్‌కు చెందిన నవనీత్ తన కుమార్తెలు అనూష (22), అనామిక (20)తో కలిసి కొంతకాలంగా కొత్తూరులో నివసిస్తున్నాడు. నవనీత్ ఐటీసీఎల్ పరిశ్రమలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, అనామిక, ధనుంజయ్ (22)లు స్థానికంగా ఉన్న బిస్కెట్ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు.అనామిక విధులకు హాజరుకాలేదు. మధ్యాహ్నం సమయంలో నవనీత్ ఇంటికి వచ్చి ఎంత పిలిచినా తలుపు తీయక పోవడంతో అనుమానం కలిగి కిటికీలోంచి లోపలికి చూడగా కుమార్తె నేలపై విగతజీవిగా కనిపించింది. అదే సమయంలో బిహార్ వాసి ధనుంజయ్ సీలింగ్‌కు ఉరివేసుకుని కనిపించాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,ప్రేమించుకున్న వీరిద్దరి వివాహంపై పెద్దలు అసమ్మతి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే మనస్తాపం కారణంగా అనామిక ముందుగా ఇంట్లోనే ఆత్మహత్య చేసుకుని ఉండగా, ఆమెకు పదేపదే ఫోన్ చేసిన ధనుంజయ్, స్పందన రాకపోవడంతో ఆమె ఇంటికి వచ్చి ఉంటాడని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రియురాలు మృతదేహాన్ని కిందికి దించి అదే చీర సాయంతో తాను కూడా ఉరి వేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.ఘటనపై కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణ సంఘటన స్థానికులను లోతుగా కలచివేసింది.

# కోడి గుడ్డు గొంతులో ఇరుక్కొని వ్యక్తి మృతి



మహబూబ్‌నగర్,డిసెంబర్ 02(ఆకాంక్ష) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన దుర్ఘటన స్థానికులను తీవ్ర విషాదంలో ముంచింది. భోజనం చేస్తూ ఉడకబెట్టిన గుడ్డు గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరి ఆడక ఓ ఆటోడ్రైవర్ ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా పెద్ద షాక్‌కు గురి చేసింది. కుటుంబ సభ్యుల కళ్ల ముందే జరిగిన ఈ ఘటన ప్రశాంత వాతావరణంలో ఒక్కసారిగా విషాద ఛాయలను కమ్మేసింది. చైతన్యనగర్‌కాలనీకి చెందిన పాండు కుమార్ (43) ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. సాధారణంగా ప్రతి రోజూ ఇంటి సభ్యులతో కలిసి భోజనం చేసే ఆయన సోమవారం రాత్రి కూడా అలానే కుటుంబంతో ఉన్నారు. భోజనం సమయంలో ఉడకబెట్టిన గుడ్డును తినే క్రమంలో ఒక భాగం అతని గొంతులో ఇరుక్కు పోయింది. మొదట్లో చిన్న అసౌకర్యంగా భావించిన కుటుంబ సభ్యులు తక్షణమే నీళ్లు తాగించేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి తీవ్రమయ్యింది. పాండు కుమార్ ఒక్కసారిగా ఊపిరి ఆడక కిందపడిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.అత్యవసరంగా అతన్ని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గుడ్డు పూర్తిగా శ్వాసనాళాన్ని మూసేయడంతో శ్వాస ఆడక మృతి సంభవించినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు వివరించారు. ఆకస్మిక మరణంతో పాండు కుటుంబం విలవిలలాడుతోంది. ఇద్దరు చిన్న పిల్లలకు తండ్రిని కోల్పోవడం భరించలేని విషాదంగా మారింది. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని నమోదు చేస్తూ కేసు నమోదు చేశారు. ఆకస్మికంగా జరిగిన ఈ ప్రమాదం జడ్చర్ల పట్టణాన్ని విషాదంలో ముంచింది. పరిచయస్తులు, స్థానికులు, మిత్రులు పాండు మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శరీరాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సాధారణంగా కనిపించే ఆహార పదార్థం అయిన గుడ్డు ఇలా ప్రాణాంతకంగా మారడం ప్రాంతంలో చర్చనీయాంశమైంది. భోజన సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయి శోకసంద్రంలో ఉన్నారు.

# రామగుండంలో స్ర్కాప్ ఎమ్మెల్యే... కమిషన్ లే ఆయన నైజం...



**- రూపాయి పెడితే అర్థ రూపాయికి పనికి రాని నాయకులు రామగుండంలో ఉన్నారు**

**- రాత్రి కలలు కని పొద్దున వచ్చి కుల కొడతాడు**

**- దిష్టిబొమ్మలు తగలబెడితే పోలీసులు చర్యలు తీసుకోరా**

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర నాయకులు కౌశిక హరి**

గోదావరిఖని. డిసెంబర్ 2(ఆకాంక్ష) : రామగుండంలో స్ర్కాప్ ఎమ్మెల్యే ఉన్నాడని కమిషన్ లే ఆయన నైజాం అని, నియోజకవర్గంలో రూపాయి పెడితే అర్థ రూపాయికి కూడా పనికిరాని నాయకులు ఎంతో మంది ఉన్నారని వారు ఈ విషయం వారు తెలుసుకోవాలని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరిలు అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీష్ రావును దొంగ అని విమర్శించే స్థాయి, వారిది కాదని కొంత మంది అజ్ఞానం లేని నాయకులు ఈ విషయాన్ని గమనించాలని రాష్ట్రంలో దిష్టి బొమ్మల దహనాల పేరుతో జరుగుతున్న రాజకీయ నాటకాలు ప్రజాస్వామ్యానికి మచ్చగా మారినట్టుగా వారు పేర్కొన్నారు. దిష్టి బొమ్మలు తగలబెట్టారని పిర్యాదులు చేస్తే సీఐ,ఏసీపీలు చర్యలు తీసుకోరా? చట్టం అందరికీ సమానమైతే ఎందుకు ఈ చర్యలు కనిపించట్లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చట్టాన్ని సొంతంగా మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారని మండిపడ్డారు. దిష్టి బొమ్మల వెనుక దాగి ఉన్న పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రహస్యం బయట పడినప్పుడు ప్రజలు చీదరించుకునే పరిస్థితులు వస్తాయని ఎక్కడి నుంచో వచ్చిన నాయకులు ఇక్కడ శాశ్వతం కాదని ఆయన మాటలు నమ్ముకొని ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ మాట్లాడితే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని ఎప్పటికైనా ఇక్కడి నాయకులు ఇక్కడి వారే అని అది గుర్తుంచుకోవాలని హద్దులు మీరి ప్రవర్తిస్తే ఎవరికైనా రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని వారు హితవు పలికారు. రామగుండంలో స్థానిక కొంత మంది కనీస జ్ఞానంలేని అజ్ఞాన నాయకులపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. అలాగే రాష్ట్రంలో దిష్టిబొమ్మల దహనాల పేరుతో జరుగుతున్న రాజకీయ నాటకాలు ప్రజాస్వామ్యానికి మచ్చగా మారినట్టుగా పేర్కొన్నారు. పవర్ ప్రాజెక్ట్ అంటే ఏమిటి? ఒక యూనిట్ అంటే ఏమిటి? అవి ప్రజలకు ఎలా చేరుతాయెా కూడా తెలియని అజ్ఞానం లేని నాయకులు రామగుండంలో పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని ఒక్క యూనిట్‌పై మూడు రూపాయల అదనపు భారం పడేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల జేబుల మీద బారం మోపుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదుప్రజలను నెట్టుకుపోతున్న అవివేకం అని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యేపై కూడా ఆయన దూకుడుగానే వ్యాఖ్యానించారు. రాత్రి ఏలా అయితే కలలు కంటున్నారో పగలు వచ్చి అదే కళలను కూల్చి వేస్తూ ప్రజలకు భయాందోళన కలిగిస్తున్నారని ఆయనను ముందుగా డాక్టర్లకు చూపించాలని ఆరోపించారు. పార్టీలో ఉన్న బాధ్యతలను, ప్రజలకు ఉన్న సమస్యలను పక్కన పెట్టి కూల్చివేత రాజకీయాలు మాత్రమే చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కమిషన్ల పాలనే ఇప్పుడు రాష్ట్ర పాలనగా మారిందని కోరుకంటి చందర్ ఆరోపిస్తూ%ఔ%రాష్ట్రంలో రేవంత్ రెడ్డి%-%భట్టి విక్రమార్క రాష్ట్రాన్ని ఎటు తీసుకెళ్తున్నారో వారికి కూడా అర్థం కావడం లేదని విమర్శించారు. పైస్థాయి కమిషన్ల నుంచి కిందస్థాయి కమిషన్ల వరకూ పాలన మొత్తం దోపిడీ దారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని రామగుండం ఎమ్మెల్యే కూడా అదే తీరును అనుసరిస్తున్నాడని మండిపడ్డారు. స్థానికంగా అభివృద్ధి అనే పేరుతో జరిగేది కమిషన్ల సేకరణ మాత్రమే. ప్రతిపక్షాలను బదనం చేయడం కోసం రోజుకి కొత్త కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేక పోయిందని వారు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు అబద్ధాలు చెప్పి ఓట్లు దక్కించుకున్నారు. గెలిచాక కూడా అదే అబద్ధాల మీదే కొనసాగుతున్నారని అన్నారు. ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ అసలు పని అని అన్నారు. బూడిద కాంట్రాక్టుల విషయంలో జరుగుతున్న అవకతవకలపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బూడిదపై మళ్లీ వెయ్యి రూపాయల రేటు పెంచేశారు. ఇది ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయం కాదు. ఇది కేవలం కొందరి జేబులు నింపడానికి తీసుకున్న నిర్ణయం అని తెలిపారు. అలాగే విద్యుత్ అంశంపై కేసీఆర్ హయాంను గుర్తుచేస్తూ"మా కేసీఆర్ ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల కరెంటు ఇచ్చాం. రైతులకు పరిశ్రమలకుఇళ్లకు ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామంటూ ప్రకటనలు చేస్తోంది. నిజానికి నేలస్థాయిలో మాత్రం 24 గంటల తరబడి పవర్‌కట్‌లు జరుగుతున్నాయి. నిజం ప్రజల ముందుకు తీసుకు రావడానికి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి రండి, పక్కా గ్రామాలకు రండి, అక్కడి రైతులను అడిగి తేల్చుకుందాం అని నేను సవాల్ విసురుతున్నా అని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసగించడం కాంగ్రెస్‌కు అలవాటై పోయిందని వారి నాయకులు చేసే ప్రతి వివరణ, ప్రతి ప్రకటనలో అబద్ధాలే ఎక్కువ. అసలు వాస్తవాలను దాచిపెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను అణగదొక్కడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రామగుండంలో జరుగుతున్నది ప్రజాస్వామ్యం కాదు. ఇది అధికారంలో ఉన్నవారి వ్యక్తిగత వ్యాపారం. కమిషన్ల కోసం చేసే దందాలను కప్పిపుచ్చడానికి ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని విచిత్రమైన ఆరోపణలు చేస్తుంటారని తీవ్రంగా ప్రస్తావించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. ప్రజా సమస్యలను పట్టించు కోకుండా కేవలం రాజకీయ ద్వేషంతో పాలన సాగుతున్నదని వ్యాఖ్యానించారు. రామగుండం ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కేవలం కాగితాలపైనే ఉందని, నేల స్థాయిలో మాత్రం పరిస్థితులు రోజు రోజుకూ మరింత దారుణంగా మారుతున్నాయని తెలిపారు. ప్రజలకు నిజాలు తెలియకుండా చేయడం కమిషన్ రాజకీయాలకు నిదర్శనమం కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు అబద్ధాలు చెప్పి ఓట్లు దక్కించుకున్నారు. గెలిచాక కూడా అదే అబద్ధాల మీదే కొనసాగుతున్నారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ అసలు పని అని అన్నారు. దమ్ముంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్దానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన వాటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ యాజమాన్యం ఒక యూనిట్ కు 4 రూపాయల 70 పైసలకే ఇవ్వడానికి సిద్ధంగా ఉండగా, మంత్రివర్గ కేబినెట్ ఇచ్చిన డి.పి.ఆర్ 10, 800 కోట్ల ప్రకారం యూనిట్ కు 7 రూపాయల 40.పైసలు పడుతుందని అలాంటప్పుడు కమిషన్ల కోసమేనా థర్మల్ పవర్ ప్లాంట్ లు అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించడం జరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి కోసం బీఆర్ఎస్ పార్టీపై అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని హితవుపలికారు. రామగుండంలో జరుగుతున్నది దౌర్జన్యం, అవినీతి, కూలగొట్టడం మాత్రమేనని ఆరోపించారు. తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కనబడిన వాటిని రోడ్డు వెడల్పు, అభివృద్ధి పేరుతో కూల్చివేస్తూ పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అంతా మోసమేనని, ఆరు గ్యారంటీలను అటకెక్కించారని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అంటూ బిల్లు పెట్టి, ఆర్డినెన్స్ తీసుకువచ్చి తీరా సర్పంచ్ ఎన్నికల్లో 17 శాతమే ఇచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి గోపు ఐలయ్య యాదవ్, బాదే అంజలి, గాధం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, కవితా సరోజినీ,నూతి తిరుపతి,నారాయణదాసు మారుతి బుర్రి వెంకటేష్ సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ,కిరణ్ జీ,జక్కుల తిరుపతి, నిమ్మరాజుల సాగర్ తిమోతి, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలి

**- ఒక్కో షాపు నిర్వాహకుడికి కనీసం 30 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి**

**- తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య**

పెద్దపల్లిటౌన్.డిసెంబర్02(ఆకాంక్ష) : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో శనివారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం స్థానికులను, వ్యాపార వర్గాలను, భక్తులను తీవ్రంగా కలచివేసిందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్లాస్టిక్ సామాగ్రిని, పిల్లల ఆట బొమ్మలను, చిన్న వస్తువులను విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్న సుమారు 20 మంది షాపు దారులు ఈ ప్రమాదంలో అసలు ఏమీ మిగలని స్థాయిలో నష్టపోయారని షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో క్షణాల్లోనే వరుసగా ఉన్న దుకాణాలన్నీ అగ్నికి ఆహుతయ్యాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొండగట్టు ఆలయం పరిసరాల్లో దశాబ్దాలుగా చిన్న చిన్న దుకాణాలు నడుపుతూ జీవనం సాగించే వాణిజ్యవేత్తలు తమకు ఉన్న వస్తువులు మాత్రమే కాదు, చాలా మంది ఇంటి సామానులు, పిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న పొదుపులు, సర్టిఫికెట్లు, భూమి పత్రాలు, బంగారం వరకు కోల్పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబాలు కట్టుబట్టలతోనే వీధిన పడిన పరిస్థితేనని గుర్తుచేశారు. రాబోయే రెండు నెలల కాలంలో సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు పలు పండుగలు, ఉత్సవాలు ఉన్న నేపథ్యంలో ముందస్తుగానే లక్షల రూపాయలు అప్పులు తెచ్చుకొని షాపుల కోసం కొత్త బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేసిన వ్యాపారులు ఆర్థికంగా పూర్తిగా నష్టం చవి చూశారని కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఒక్కో షాపు నిర్వాహకుడికి కనీసం 30 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ తరఫున ప్రభుత్వం ముందు డిమాండ్ ఉంచారు. ప్రమాదం జరిగి గంట దాటిన తర్వాతనే ఫైర్ ఇంజన్లు ఘటనాస్థలానికి చేరుకోవడం వల్ల నష్టం మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మంటలు ఆరిపోయేంత వరకు వ్యాపారుల కళ్ల ముందే వారి శ్రమ అన్నీ కాలిపోవాల్సి వచ్చిందని, సకాలంలో అగ్నిమాపక సిబ్బంది చేరి ఉంటే అంత పెద్ద నష్టం తప్పేదని ఆయన అభిప్రాయ పడ్డారు. దీంతో పాటు షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రకటించిన నేపథ్యంలో విద్యుత్ శాఖ కూడా బాధితులను ఆదుకునే బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని పంపించాలని, తక్షణ సహాయక చర్యలు ప్రారంభించి కనీస ప్రత్యామ్నాయ వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొండగట్టు వద్ద వ్యాపారం చేసి జీవనం సాగించే వాణిజ్యవేత్తలు ప్రభుత్వ సహాయం లేకుండా తిరిగి లేచుకోలేరని, వారికి ఆర్థిక, సామాజిక భరోసా ఇవ్వడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు విస్తృతంగా పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు. జిల్లాధ్యక్షుడు గుమ్మడి కొమురయ్యతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు కే.రాజు, బి.సుధాకర్, కే.అంజయ్య తదితరులు బాధితులను పరామర్శించి సమస్యలను తెలుసుకున్నారు.

# గుంజపడుగులో వైన్ షాప్ వివాదం

**ప్రారంభోత్సవంలోనే గ్రూప్ సభ్యుల మధ్య నెలకొన్న అంతర్గత వివాదాలు**



మంథని,డిసెంబర్ 02(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో కొత్తగా ఏర్పాటైన వైన్ షాప్ ప్రారంభోత్సవం గ్రూప్ సభ్యుల మధ్య అంతర్గత వివాదాల కారణంగా అర్ధాంతరంగా ఆగి పోవడం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. నూతన మద్యం టెండర్ల ప్రక్రియలో 38 మంది కలిసి గ్రూప్‌గా దరఖాస్తు చేయగా, అగ్రిమెంట్ ప్రకారం ఎవరి పేరిట లక్కీ డ్రాలో షాప్ వచ్చినా అందరూ కలసి షాప్‌ను నడపాల్సిందిగా ముందస్తు ఒప్పందం చేసుకున్నారు. అయితే డ్రాలో గ్రూప్ సభ్యురాలు భారతి పేరుపై షాప్ వచ్చిన తర్వాత, ఆమె అగ్రిమెంట్‌కు విరుద్ధంగా వ్యవహరించడం ఇతర సభ్యుల ఆగ్రహానికి దారితీసింది. గ్రామంలో నెలకొన్న ఉద్రిక్తతకు తగ్గట్లుగానే ఉదయం నుంచే వైన్ షాప్ ముందుకు భారీగా గ్రూప్ సభ్యులు చేరుకున్నారు. అగ్రిమెంట్ ప్రకారం నడవాలి ఒకరేమీ, అందరేమీ" అని నినాదాలతో ఆందోళన చేపట్టారు. భారతి ముందస్తు ఒప్పందాల్ని పట్టించుకోక పోవడంతో 37 మంది సభ్యులు ఏకగ్రీవంగా షాప్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్నారు. షాప్‌కు వచ్చిన లిక్కర్ మాల్‌ను కూడా షాపులోకి ప్రవేశించనీయకుండా వాహనంలోనే నిలిపి ఉంచారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మంథని ఎస్ఐ సాగర్, ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. ఇరు పక్షాల మధ్య సయోధ్యకు ప్రయత్నించినా, అగ్రిమెంట్ అమలుపై యజమాని వైఖరి మారక పోవడంతో చర్చలు ఫలితం లేకుండానే ముగిశాయి. సమస్య పరిష్కారమయ్యేంత వరకు షాప్ తాలూకా అన్ని కార్యక్రమాలను నిలిపి వేయాలని సభ్యులు స్పష్టంచేశారు. ఈ ఉద్రిక్తతను కళ్లారా చూసిన గ్రామస్థులు కూడా గ్రూప్ సభ్యులకే మద్దతు ఇస్తూ నిలబడ్డారు. ముందుగా ఏం మాట్లాడుకున్నామో దానికి కట్టుబడి ఉండాలి. గ్రూప్ నమ్మకం వల్లే ఈ టెండర్లు వేసాం. ఒప్పందం ఉల్లంఘిస్తే ఇలాంటివే జరుగుతాయని ఆందోళనలో పాల్గొన్న బత్తిని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, మల్లేష్, సురేందర్ రెడ్డి, కూర శ్రీనివాస్ తదితరులు తెలిపారు. సమస్య చెలరేగినప్పటి నుంచి గ్రామంలో వైన్ షాప్ వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. టెండర్ల ప్రక్రియలో అగ్రిమెంట్ ప్రధానం అయినప్పటికీ అనేక ప్రాంతాల్లో ఇలాంటి విభేదాలు తరచుగా ఎదురవుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. గ్రూప్ అంతర్గత కలహాలు పరిష్కారమయ్యే దాకా మాల్ డిస్పాచ్ చేయబోమని ఎక్సైజ్ అధికారులు స్పష్టంచేయడంతో షాప్ ప్రారంభోత్సవం ఎంతవరకు వాయిదా పడుతుందన్నది ఆసక్తిగా మారింది. గ్రూప్ సభ్యులు సయోధ్యకు సిద్ధంగా ఉన్నప్పటికీ, భారతి అగ్రిమెంట్ అమలు చేయాలనే కీలక అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతూనే ఉండగా, పరిష్కారానికి పెద్దల జోక్యం అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటనతో మంథని మండలంలో మద్యం షాపుల కేటాయింపు, నిర్వహణపై నూతన చర్చ మొదలైంది. భవిష్యత్తులో ఇలాంటి విభేదాలు లేకుండా టెండర్ ప్రక్రియ మరింత పకడ్బందీగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

న్యూఢిల్లీ,డిసెంబర్ 2 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది.

# శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలి

### - గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ వంశీకృష్ణ....



కరీంనగర్. డిసెంబర్ 02(ఆకాంక్ష) : కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ వంశీకృష్ణ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఈ సమయంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామాల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా అందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక పహారా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, గ్రామస్థులు చట్టాన్ని గౌరవిస్తూ ముందడుగు వేయడం అవసరమని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతులు తీసుకోవడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, అలాంటి ప్రలోభాలు స్వీకరించడం చట్టపరమైన నేరమని ఎస్ఐ వంశీకృష్ణ హెచ్చరించారు. ఓటర్లను ఆకర్షించేందుకు కొందరు అభ్యర్థులు, కార్యకర్తలు అనుసరిస్తున్న అక్రమ పద్ధతులపై పోలీసులు గట్టి నిఘా పెట్టారని తెలిపారు. ఎవరైనా ఈ తరహా చర్యల్లో పాల్గొంటే వారిపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో స్వచ్ఛమైన, పారదర్శక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని చెప్పారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు వార్తలు, పుకార్లు, రాజకీయ ఉద్దేశ్యపూర్వక పోస్టులను షేర్ చేసేదీ, ప్రచారం చేసేదీ పూర్తిగా మానుకోవాలని సూచించారు. చిన్న చిన్న పుకార్లు కూడా పెద్ద సమస్యలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. నిజానిజాలు తెలియని సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వైరల్ చేయకూడదని పౌరులకు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి విధినని, దాని ఉల్లంఘనకు ఎవ్వరూ మినహాయింపు కారని చెప్పారు. ఎన్నికల కాలంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు, వాహనాలు, అక్రమ రవాణా, డబ్బు పంపిణీ, మద్యం నిల్వ, బెదిరింపులు లేదా ఇతర అక్రమ చర్యలు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ వంశీకృష్ణ సూచించారు. గంగాధర మండలంలోని ప్రతి గ్రామంలో ఓటర్లు భయం లేకుండా తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోలింగ్ రోజు గ్రామాల్లో ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా, వాతావరణం ప్రశాంతంగా ఉండేందుకు అదనపు పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు చెప్పారు. మహిళా ఓటర్లకు, వృద్ధులకు, దివ్యాంగులకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రధానమని ఎస్ఐ వంశీకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుత వాతావరణంలో, చట్టపరమైన పద్ధతుల్లో, స్వేచ్ఛాయుతంగా జరగేందుకు ప్రజలు, అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని ఎస్ఐ వంశీకృష్ణ కోరారు.

# ధాన్యం కొనుగోలు నిలిచి పోవడంతో రైతుల ఆగ్రహం

### - సొసైటీ కార్యాలయాన్ని మూసేసి రాస్తారోకో



కరీంనగర్,డిసెంబర్ 2(ఆకాంక్ష) :కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు సమస్యలు తీవ్రమయ్యాయి. నెల రోజులుగా సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు సాగకపోవడంతో రైతులు ఆగ్రహ ప్రదర్శనకు దిగారు. పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించకపోవడంతో ఆవేదన చెందుతున్నామని రైతులు తెలిపారు. బస్తాలు కుప్పలుగా వేసి ఉంచినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం రైతుల్లో మరింత అసహనానికి దారితీసింది. రైతులు ఉదయం నుంచే సొసైటీ కార్యాలయం ఎదుట చేరి ధర్నా నిర్వహించారు. తర్వాత కార్యాలయం తలుపులను మూసి వేయించి రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. ట్రాక్టర్లు, బైకులు అడ్డంగా పెట్టి రాకపోకలకు అడ్డుగోడగా నిలిచారు. గ్రామంలోని రైతులు పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు.రైతులు తెలిపారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతూ మమ్మల్ని ఇక్కట్టుపెట్టుతున్నారు. బస్తాలు రోజూ పగటి వేళ ఎండలో, రాత్రిళ్లు మంచులో పాడైపోతున్నాయి. తూకం వేసే సిబ్బంది రావడం లేదు. అధికారులు మమ్మల్ని వెందులాడిస్తున్నారని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక ఇటీవల తూకం ప్రక్రియలో పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. 43 కిలోల చొప్పున అధికారికంగా తూకం వేసి మిల్లర్ల వద్దకు పంపుతున్నాం. కానీ అక్కడికి చేరుకున్నాక బస్తాకి మరో అయిదు కిలోలు తరుగు పేరిట కట్ చేస్తున్నారు. ఇది ఏ రీతిగా న్యాయం?" అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అన్యాయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల నిరసనతో సొసైటీ వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. అధికారులు వచ్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. పోరండ్లలో రైతులు పండించిన ధాన్యం ఇప్పటికే నిల్వ స్థలం లేని పరిస్థితుల్లో నష్టపోతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే ధాన్యం పాడైపోయే ప్రమాదం ఉందని, బాధ్యత ఎవరు తీసుకుంటారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని రైతులు మరోసారి కోరారు.

# సీఐటీయూ రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల



మెదక్. డిసెంబర్ 02(ఆకాంక్ష) : మెదక్ పట్టణంలో జరగనున్న సీఐటీయూ 5వ రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు సన్నాహక కార్యక్రమాలు మంగళవారం వేగంగా కొనసాగాయి. మండలంలోని అజ్జమరి గ్రామంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలను కేంద్రానికి వినిపించే కీలక వేదికగా ఈ మహాసభలు మారనున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా ఉండాల్సిన కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో సడలిస్తూ, కార్మికులు ఎన్నేళ్ల పోరాటాల ద్వారా సాధించిన హక్కులను క్రమంగా తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం ?26,000 అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, వివిధ రంగాల్లో పని భారం పెంచుతూ శ్రమను దోచుకుంటున్న పద్ధతి దారుణమని ఆయన పేర్కొన్నారు.అలాగే ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి మౌలిక సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని, అస్తవ్యస్తంగా ఉన్న కార్మిక రంగ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ వద్ద సీఐటీయూ 5వ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. మొదటి రోజు 7వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించబడనుందని, 8 మరియు 9 తేదీలలో తెలంగాణలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సదస్సులు, చర్చలు జరిపి భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేస్తామని చెప్పారు.కావున ఈ మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజాస్వామ్య శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, శేఖర్, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీల్లో, సామాజిక మాధ్యమాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

### - సైబర్ నేరాల నివారణకు, ప్రజల్లో డిజిటల్ భద్రతపై అవగాహన...

### - ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్..



నాగర్‌కర్నూల్.డిసెంబర్02(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణకు, ప్రజల్లో డిజిటల్ భద్రతపై అవగాహన పెంపుకు రాష్ట్ర పోలీసు విభాగం చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం "ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్" పోస్టర్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అధికారికంగా ఆవిష్కరించారు. పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు డిజిటల్ లావాదేవీల్లో, సామాజిక మాధ్యమాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిసెంబర్ 2 నుండి జనవరి 12, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు ఆరు వేర్వేరు థీమ్స్‌తో ప్రజలకందరికీ సైబర్ భద్రతపై అవగాహన కల్పించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని వివరించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 'గోల్డెన్ అవర్' లో ఫిర్యాదు చేయడం అత్యంత కీలకమని, మొదటి గంటలో ఇచ్చే సమాచారమే నేర పరిశోధనకు దోహదం చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకునేందుకు కొంతమంది దుండగులు "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసపూరిత కాల్స్ చేస్తున్నారని, పోలీస్ శాఖలో అలాంటి ప్రక్రియ అస్సలు లేదని హెచ్చరించారు. అలాంటి కాల్స్ పూర్తిగా మోసమేనని ప్రజలు గమనించాలని సూచించారు. ఏఐ టూల్స్ ద్వారా ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని, ఇలాంటి సందర్భాల్లో ఎవరు భయం చెందకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. బ్యాంకులు ఎప్పుడూ %ూూ% లేదా %ఖజ% అప్‌డేట్ కోసం ఫోన్ చేసే పరిస్థితి ఉండదని, అలాంటి కాల్స్‌ను వెంటనే నిలిపేయాలని, ఎట్టి పరిస్థితుల్లోను వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు యువతను లక్ష్యంగా చేసుకుంటున్నాయని, అలాంటి యాప్‌ల మోహానికి లోనవకూడదని హెచ్చరించారు. ఏ విధమైన మోసానికి గురైనా, వెంటనే పోలీసుల్ని సంప్రదించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని, అందుకే ఎలాంటి సంకోచం లేకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావ్, సైబర్ క్రైమ్ విభాగం సిబ్బంది, పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమం సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత జాగృతి పెంచుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ విజయోత్సవ సభపై

# బీఆర్ఎస్ నేతల విమర్శలు



నారాయణపేట.డిసెంబర్ 02(ఆకాంక్ష) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విజయోత్సవ సభలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. విజయోత్సవ సభ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మక్తల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు ప్రజలు హాజరుకాకపోవడంతో సభ తుస్సుమన్నదని పేర్కొన్నారు. "ఇద్దేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించింది? ఏ విజయమే సాధించకపోయినా విజయోత్సవాలు జరపడం ప్రజలను అవమానపరచడం లాంటిదే" అని ఇద్దరు నేతలు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో చేసిన వ్యాఖ్యలు ప్రజలను మరింత గందరగోళానికి గురి చేశాయని పేర్కొన్నారు. "ఇరిగేషన్ పూర్తి చేశామని, విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని చెప్పడం అబద్ధాలకే గరిష్ఠం" అని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు%-%రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 85 శాతం పూర్తయిందని గుర్తు చేశారు. "ఇద్దేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఒక్క తట్టెడు మన్ను కూడా తీయలేదు. అయినా ఇరిగేషన్ పూర్తి చేశామని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. కనీసం ఒక్క ఎకరానికైనా నీళ్లు అందించారు? అందించలేదంటే ఎందుకు అబద్ధాలు?" అని ప్రశ్నించారు. ఇదే సమయంలో, స్థానిక మంత్రులు చెప్పిన నీరువితరణ గణాంకాలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. "1,10,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చామంటారు. ఎక్కడ ఇచ్చారు? ఒక ఎకరాన్నైనా చూపిస్తారా?" అని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కమిషన్ల కోసమే నారాయణపేట%-%కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తెరపైకి తీసుకొచ్చింది. జీవో నెంబర్ 69 ద్వారా ప్రాజెక్టు పేరుతో కొత్తగా కాంట్రాక్టుల పందేరాన్ని ప్రారంభించింది. ఈ ప్రాజెక్టుకు సరైన డీపీఆర్ కూడా లేదని ఆరోపించారు.ప్రాజెక్టు అంచనా 1600 కోట్లు అన్నారు. తర్వాత 2800 కోట్లు.. ఆపై 4200 కోట్లు.. ఇప్పుడు 5400 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. వీరి లక్ష్యం అభివృద్ధి కాదు, కమిషన్ల వేట మాత్రమే" అని మండిపడ్డారు.అభివృద్ధిపై మాట్లాడే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, రాష్ట్రాన్ని మోసగించడమే వీరి ధ్యేయమైందని విమర్శలు గుప్పించారు.

# ఆరోగ్యం

## కొరియన్ గ్లాస్ స్కిన్ కావాలా .. ఇది తెలుసుకోండి!



అందమైన, ఆరోగ్యకరమైన చర్మం కావాలని ఎవరు కోరుకోరు. ప్రతి ఒక్కరూ మన చర్మం అందంగా ఉండాలని అనుకుంటారు. అందమైన చర్మాన్ని సొంతం చేసుకుని మెరుస్తూ ఉండాలని కలలు కంటారు ముఖ్యంగా మహిళలు అయితే కొరియన్ గ్లాస్ స్కిన్ లా మెరిసిపోయే స్కిన్ కావాలని భావిస్తారు. ఇక అటువంటివారు ప్రకాశవంతమైన స్కిన్ కావాలంటే ఏం చేయాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కొరియన్ గ్లాస్ స్కిన్ కావాలంటే జీవన శైలి ముఖ్యం కొరియన్ గ్లాస్ స్కిన్.. ఇది లోపల నుండి ప్రకాశించే స్పష్టమైన మరియు చాలా హైడ్రేటెడ్ గా ఉండే చర్మం. ఇది మన అందాన్ని మరింత పెంచుతుంది. ఇటీవల కాలంలో కొరియన్ గ్లాస్ స్కిన్ కోసం అమ్మాయిలు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. అయితే కొరియన్ గ్లాస్ స్కిన్ కావాలంటే జీవన శైలి కూడా చాలా ముఖ్యమని బ్యూటీషియన్లు చెబుతున్నారు.

బియ్యం పిండితో ఇలా చేస్తే చర్మ నిగారింపు చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే అందంగా మెరిసిపోవాలంటే తగినంత నిద్ర కూడా అవసరమని సూచిస్తున్నారు. ఇక స్కిన్ డీహైడ్రేట్ కాకుండా వారానికి రెండుసార్లు హైడ్రేటింగ్ షీట్ మాస్క్ ను ఉపయోగించడం మీ స్కిన్ కు అదనపు మెరుపు నిస్తుందని చెబుతున్నారు. మనం ఇంట్లోనే ముఖ సౌందర్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, కొరియన్ గ్లాస్ స్కిన్ లాంటి లుక్కు పొందడానికి బియ్యం పిండి సహజమైన ఎక్స్ ఫోలియేటర్ గా పనిచేస్తుందని, ఇది మన చర్మానికి కావలసిన నిగారింపును ఇస్తుందని చెబుతున్నారు.

బియ్యం పిండి ఫేస్ ప్యాక్ తో కొరియన్ గ్లాస్ స్కిన్ బియ్యం పిండిలో పాలు కానీ పెరుగు కానీ కలిపి దాంతో ఫేస్ ప్యాక్ వేస్తే ఇది చర్మాన్ని కాంతివంతం చేసే మృదువుగా ఉండేలా చేస్తుందని చర్మంపై ఉన్న మచ్చలను తగ్గించే సహజసిద్ధమైన మెరుపును తెస్తాయని చెబుతున్నారు. కాబట్టి కొరియన్ గ్లాస్ స్కిన్ కావాలంటే ముందు ఇంట్లోనే సహజ పద్ధతులను ఫాలో అవ్వండి. బ్యూటీ పార్లర్ల వెంట పరిగెత్తడం మానేయండి.

## ఆలుగడ్డ శనగపప్పు మసాలా కూర ఇలా చేస్తే నాన్ వెజ్ కూడా పనికిరాదు!

ఆలుగడ్డలను రకరకాలుగా వండుకోవచ్చు. ఆలుగడ్డలను ఉడికించి ఫ్రై చేసుకోవడం, నేరుగా కట్ చేసి ఫ్రై చేసుకోవడం, వివిధ రకాల కూరల్లో ఆలుగడ్డను వేసి వండడం చేయవచ్చు. అయితే ఆలుగడ్డతో శనగపప్పును కూడా జత చేసి మసాలా కర్రీ వండితే అది అన్నంలోకి కాదు రోటీ లలోకి, దోసెల్లోకి కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. కొంచెం డిఫరెంట్ గా ఆలుగడ్డ కూర తయారు చేయాలనుకునేవారు ఈ రెసిపీ ఎలా చేయాలో తెలుసుకోండి.

కావలసిన పదార్థాలు ఆలుగడ్డలు- అరకిలో శనగపప్పు- 100 గ్రాములు గరం మసాలా- ఒక స్పూను అల్లం వెల్లిగడ్డ పేస్టు- ఒక స్పూను ఉప్పు- రెండు స్పూన్లు( రుచికి తగినంత) కారం- రెండు స్పూన్లు పసుపు- అర స్పూను ఉల్లిపాయలు- రెండు పచ్చిమిరపకాయలు- నాలుగు నూనె- మూడు స్పూన్లు ధనియాల పొడి- ఒక స్పూను.

తయారీ విధానం ముందుగా గంటసేపు శనగపప్పును నీళ్లు పోసి నానబెట్టుకోవాలి. ఆలుగడ్డలు పొట్టు తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలను కూడా కట్ చేసుకుని పెట్టుకోవాలి. ఈ కూరను కుక్కర్లో వండుకుంటే త్వరగా అవుతుంది. అలాగే రుచిగా కూడా ఉంటుంది. ముందుగా స్టవ్ పైన కుక్కర్ పెట్టుకొని అందులో మూడు స్పూన్ల నూనె పోసుకొని నూనె వేడి అయిన తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయల ముక్కలు వేసి కాస్త ఫ్రై చేసుకోవాలి. తర్వాత అందులో ఒక స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయేదాకా ఫ్రై చేయాలి.



ఆలుగడ్డ, శనగపప్పు మసాలా కూర ఇలా అందులో కట్ చేసి పెట్టుకున్న ఆలుగడ్డలను వేసి రెండునిమిషాలు ఉడికించాలి. ఆపై నానబెట్టుకున్న శనగపప్పును కూడా అందులో వేసుకోవాలి. బాగా కలుపుకొని కొద్దిగా మగ్గనివ్వాలి. తర్వాత అందులో అర స్పూన్ పసుపు, రెండు స్పూన్ల ఉప్పు, రెండు స్పూన్ల కారం, స్పూన్ గరం మసాలా వేసి బాగా కలిపి మళ్లీ రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. ఆపై అందులో తగినంత నీళ్లుపోసి కుక్కర్ మూత పెట్టి మూడు విజిల్స్ వచ్చేవరకు ఉడికించుకోవాలి. అన్నం, రోటీ, దోసెలకు బెస్ట్ మూడు విజిల్స్ వచ్చిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, కొద్దిసేపటి తర్వాత కుక్కర్ మూత తీసి మళ్లీ స్టవ్ ఆన్ చేసి కూరను ఉడికించుకోవాలి కూర మరి పలుచగాను, లేదా మరీ చిక్కగా లేకుండా వేసుకునే కన్సిస్టెన్సీ చూసుకొని కొద్దిగా వాటర్ యాడ్ చేసుకోవాలి. కూర ఉడుకుతున్నప్పుడే దాంట్లో ఒక స్పూను ధనియాల పొడి కూడా వేసుకుని ఉడికించుకోవాలి. ఒక రెండు నిమిషాలు ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని వేడివేడి అన్నంలో కానీ, రోటిలో కానీ దోశలో కానీ తింటే ఎంతో బాగుంటుంది. ట్రై చేయండి.

## చికెన్, మటన్‌కి ఏమాత్రం తీసిపోని "మిల్ మేకర్ కర్రీ".. ఎలా చేయాలంటే ??



మిల్ మేకర్ (సోయా చంక్స్).. ప్రోటీన్ పుష్కలంగా ఉండే ఇవి శాకాహారులకి మాంసాహారానికి ప్రత్యామ్నాయం. జిమ్ చేసే వారు, బరువు తగ్గాలని చూసే వారు, పిల్లలకు మంచి పోషకాహారంగా ఇవ్వాలని భావించే వారందరికీ ఇది బెస్ట్ ఆప్షన్. అయితే ఇవి చాలామందికి అంతగా ఇష్టం ఉండదు. అందుకే వీటిని కొంచెం జాగ్రత్తగా, సరైన మసాలాలతో వండితే... దాని రుచి అచ్చం నాన్-వెజ్ కర్రీలా ఉంటుందని చాలా మంది అంటుంటారు. ముఖ్యంగా టొమాటోతో చేసిన కర్రీలో మీల్ మేకర్ అద్భుతంగా కలిసి, అన్నం, చపాతీ ఏదితోట్కనా రుచిగా తినిపిస్తుంది. ఇంట్లో కూరగాయలు లేని రోజుల్లో అయితే ఈ కర్రీ ఈజీగా చేసెయ్యొచ్చు. మిల్ మేకర్ నానబెట్టి మసాలాలలో బాగా వేపితే ఇంకా మంచి రుచి ఇస్తుందని వివరిస్తున్నారు. గరం మసాలా రుచి కలిసినప్పుడు మీల్ మేకర్ కర్రీ మరింత పుల్లగా, స్పైసీగా, హోమ్ స్టైల్ టేస్ట్‌తో తయారవుతుంది. అందుకే మీకోసం ప్రత్యేకంగా ఈ వంట ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఈజీ టిప్స్ తో చేసే ఈ వంట చికెన్, మటన్‌కి ఏమాత్రం తీసిపోదని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

కావాల్సిన పదార్థాలు.. మిల్ మేకర్ (సోయా చంక్స్): 1 కప్పు ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి)టొమాటోలు: 3-4 (సన్నగా తరిగినవి) అల్లం-వెల్లుల్లి పేస్ట్: 1 టీస్పూన్ పచ్చిమిర్చి: 1-2 (తరిగినవి)నూనె: 2-3 టేబుల్ స్పూన్లు జీలకర్ర: 1 టీస్పూన్ పసుపు: 1/4 టీస్పూన్ కారం: 1-2 టీస్పూన్లు ధనియాల పొడి: 1-2 టీస్పూన్లు గరం మసాలా: 1/2 టీస్పూన్ ఉప్పు: రుచికి సరిపడా కొత్తిమీర: గార్నిష్ కోసం నీళ్లు: అవసరమైనంత తయారీ విధానం.. ముందుగా ఒక గిన్నెలో వేడి నీళ్లు తీసుకుని అందులో కొంచెం ఉప్పు వేసి మీల్ మేకర్‌ను 15-20 నిమిషాలు నానబెట్టాలి. అది ఉబ్బి మెత్తబడిన తరువాత నీటిని పూర్తిగా పిండేయాలి. ఇలా పిండడం చాలా ముఖ్యం-దీనివల్ల మసాలాలు చంక్స్‌కు బాగా సోకుతాయి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేడి చేసి జీలకర్ర వేసి తాలింపు రాగానే ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయిన తర్వాత టొమాటోలు వేసి పూర్తిగా మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. అనంతరం పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు వేసి మసాలా నూనె పైకి తేలే వరకు సిమ్‌లో ఉడికించాలి. ఇక నానబెట్టి పిండిన చంక్స్‌ను ఈ మసాలాలో వేసి బాగా కలపాలి. 4-5 నిమిషాలు వేయిస్తే మసాలా బాగా పట్టిపోతుంది. ఇప్పుడు సుమారు 1 నుండి 1½ కప్పుల నీళ్లు వేసి మూత పెట్టి 10-12 నిమిషాలు ఉడికించాలి. ప్రెషర్ కుకర్‌లో చేస్తే 2 విజిల్స్ సరిపోతాయి. గ్రేవీ మీకు కావాల్సినట్టు వచ్చేలా నీళ్లు పోసుకోవాలి/ చివరగా స్టౌ ఆఫ్ చేసిన తర్వాత కొత్తిమీర చల్లి సర్వ్ చేసుకోవచ్చు. అదనపు చిట్కాలు.. మీల్ మేకర్‌ను నానబెట్టేటప్పుడు నీళ్లలో కొద్దిగా పసుపు వేసినా బాగుంటుంది. టొమాటోలు ఎక్కువగా వేస్తే కర్రీ పుల్లగా, హోటల్ స్టైల్‌గా అవుతుంది. కారం బదులుగా రెడ్ చిలీ పేస్ట్ వేసినా కర్రీ మరింత రంగు వస్తుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కైనా, లంచ్‌కైనా, డిన్నర్‌కైనా ఈ కర్రీ సూపర్‌గా సూటవుతుంది. ఫ్రిజ్‌లో పెట్టి తర్వాత వేడి చేసినా రుచి అలాగే ఉంటుంది.

## మామిడికాయ చేపల పులుసు ఈజీగా ఎలా చేయాలంటే..?



అలానే నెల్లూరు చేపల పులుసు స్టైల్ లోనే బాగా ఫేమస్ అయిన మరో ప్రత్యేక వంటకం అంటే మామిడికాయ చేపల పులుసు అనే చెప్పాలి. ఈ ప్రాంతం లోని వారిని ఇది మరో సాంప్రదాయంగా వండే వంటకంగా నిలుస్తుంది. పచ్చి మామిడికాయ వాడటం వల్ల చేపలు పులుసును బాగా పీల్చుకుని అదిరిపోయే రుచినిస్తాయి. దీన్ని వేడి వేడి అన్నంతోనూ, జొన్న రొట్టెలతోనూ, లేదా దోసెతోనూ తింటే అద్భుతంగా సరిపోతుంది. ఇప్పుడు ఈ అద్భుతమైన మామిడికాయ చేపల పులుసు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం..

మామిడికాయ చేపలపులుసు కోసం కావాల్సిన పదార్థాలు.. చేప ముక్కలు - 8-10 ఎర్ర కారం - 1 టేబుల్ స్పూన్ పసుపు - 1 టీస్పూన్ ఉప్పు - 1 టీస్పూన్ ధనియాలు - 1 టేబుల్ స్పూన్ మెంతులు - 1 టీస్పూన్ జీలకర్ర - 1 టీస్పూన్ ఆవాలు - 1 టీస్పూన్ నూనె - 1 టేబుల్ స్పూన్ కరివేపాకు - 8-10 ఆకులు ఉల్లిపాయ - 1 (సన్నగా తరగాలి) పచ్చిమిర్చి - 2-3 (పొడవుగా చీల్చాలి) టమాటో - 1 (క్యూబ్స్‌గా) పచ్చి మామిడికాయ - 1 చిన్నది (తొక్కతోనే ముక్కలు చేయాలి) చింతపండు రసం - 2 టేబుల్ స్పూన్లు కొత్తిమీర - గార్నిష్ కోసం ఉప్పు - 1 టీస్పూన్ ఎర్ర కారం - 1 టేబుల్ స్పూన్ పసుపు - 1 టీస్పూన్.

ముందుగా చేప ముక్కలను కడిగి పూర్తిగా తుడిచి ఆరబెట్టాలి. మసాలాలు పట్టించి కనీసం 15 నిమిషాలు ఆరబెట్టాలి. ( ఇలా చేస్తే చేప వాసన పోతుంది, మసాలా లోపలికి బాగా పడుతుంది.) ధనియాలు, మెంతులను పాన్‌లో 2 నిమిషాలు వేయించి చల్లారనివ్వాలి. తరువాత మెత్తగా పొడి చేసుకోవాలి. ఇప్పుడు పాన్‌లో నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడగానే కరివేపాకు వేయాలి.

ఆ తర్వాత పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేంత వరకు వేయించాలి. టమాటో వేసి 3 నిమిషాలు మగ్గనివ్వాలి. ఇప్పుడు మామిడికాయ ముక్కలను వేయి 2 నిమిషాలు మూత పెట్టి ఉడకనివ్వాలి. అనంతరం ఉప్పు, కారం, పసుపు, మెంతి-ధనియాల పొడి వేసి బాగా కలపాలి. చింతపండు రసం వేసి మరో 4-5 నిమిషాలు మరిగించాలి. చివరగా చేప ముక్కలను జాగ్రత్తగా వేసి చేపలు తగలకుండా పాకలో సెట్టవ్వాలి. తక్కువ మంటపై 15 నిమిషాలు మూతపెట్టి ఉడకనివ్వాలి. ఫైనల్ గా కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేయాలి. అదనపు సూచనలు.. ఎముకలున్న చేపలతో రుచి రెట్టింపు అనిపిస్తుంది. పచ్చి మామిడికాయ పుల్లగా ఉండాలి, తీయగా ఉంటే రుచి తగ్గిపోతుంది. పులుసు రాత్రంతా ఉంచితే మరుసటి రోజు రుచికి మరింత బాగుంటుంది. చేప వేసిన తర్వాత కలపకూడదు.. కేవలం పాత్రను ఓ వైపు నుంచి ఓ వైపుకు జాగ్రత్తగా కదిపితే సరిపోతుంది. రుచిని మరింత పెంచడానికి ఒక చిన్న ముక్క వెల్లుల్లి లేదా ½ టీస్పూన్ మిరియాల పొడి వేసుకోవచ్చు.

# సినిమా న్యూస్



## చీరకట్టులో మెస్మరైజ్ చేస్తున్న మృణాల్



మృణాల్ ఠాకూర్ ఈ పేరుకు పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్గా ఉంటూ అభిమానులకు చేరువవుతున్న ఈమె.. రోజుకొక ఫోటో షూట్ పంచుకుంటూ ఫాలోవర్స్ను కూడా పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా చీర కట్టులో అభిమానులను మెస్మరైజ్ చేయడానికి వచ్చేసింది మృణాల్ ఠాకూర్. మేతి కలర్ చీర కట్టుకొని అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించిన ఈమె.. తన అందాలతో మరొకసారి ఆకట్టుకుంది. చీరకు తగ్గట్టుగా జువెలరీని మ్యాచ్ చేస్తూ ధరించిన ఈమె.. తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుని అందంతో కట్టిపడేస్తోంది. చాలా రోజుల తర్వాత ఇలా చీర కట్టులో కనిపించి తన అందాలను హైలెట్ చేయడమే కాకుండా అభిమానులను సైతం ఆకట్టుకుంటోంది మృణాల్ ఠాకూర్. మొత్తానికైతే ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవ్వడమే కాకుండా అభిమానులు పలు రకాల హార్ట్ ఎమోజీలను, ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ తమ అభిప్రాయాలను ఎక్స్ప్రెస్ చేస్తున్నారు. ప్రముఖ సినీ నటిగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టకు ముందు 2012లో 'ముజ్సే కుచ్ కెహెతి.. ఏ ఖామోషియాన్' అనే హిందీ సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని మొదలుపెట్టింది. 2014లో వచ్చిన విట్టి దండు అనే మరాఠీ చిత్రం ద్వారా సినీ రంగంలోకి అడుగుపెట్టిన మృణాల్.. మరాఠీ చిత్రం తోపాటు హిందీ, తెలుగు చిత్రాలలో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తొలిసారి హీరోగా లీడ్రోల్ పోషిస్తూ తెరకెక్కించిన ఫుల్ లెంగ్త్ చిత్రం సీతారామం. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ద్వారా మృణాల్ తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమా అయినా ఇందులో సీత పాత్రలో చాలా అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపించి, తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' అనే సినిమాలో జ్యోత్స్న క్యారెక్టర్ లో నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక అదే జోష్ తో హ్యాట్రిక్ అందుకుంటుంది అని అందరూ అనుకున్నారు. అలా విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన 'ది ఫ్యామిలీ స్టార్'సినిమాలో కూడా హీరోయిన్గా నటించింది. కానీ ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అలా ఈ సినిమాతో డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఇకపోతే అవకాశాలు లేకపోవడంతో బాలీవుడ్ కి పరిమితమవుతుందని అనుకుంటున్న సమయంలో.. సడన్గా అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో అవకాశాన్ని దక్కించుకుంది.

## ఒక హీరోతో ఆరుగురు హీరోయిన్లు.. ఇది అసలు నిజం!




మాస్ మహారాజా స్పీడ్ గురించి అందరికీ తెలిసిందే. ఒక సినిమా రిలీజ్ కాకముందే మరో రెండు ప్రాజెక్టులు లైన్లో పెడుతుంటారు. అయితే ఇండస్ట్రీలో ఒక విచిత్రమైన వార్త కొద్ది గంటలుగా చక్కర్లు కొట్టింది. ఇది విన్న వారంతా షాక్ అయ్యారు. ఒక సీనియర్ హీరో సినిమా కోసం ఇంత మంది భామలు క్యూ కట్టారా అని ఆశ్చర్య పోయారు. సోషల్ మీడియాలో దీనిపై రకరకాల మీమ్స్, డిస్కషన్స్ కూడా గట్టిగానే నడిచాయి. సీనియర్ హీరోలకు జోడీని సెట్ చేయడం మేకర్స్ కు ప్రస్తుతం పెద్ద టాస్క్ గా మారింది. అలాంటిది రవితేజ కొత్త సినిమాలో ఏకంగా ఆరుగురు హీరోయిన్లు నటించబోతున్నారని జోరుగా ప్రచారం జరిగింది. ఒక్కరు దొరకడమే కష్టమైన ఈ రోజుల్లో, ఏకంగా అరడజను మందితో రవితేజ రొమాన్స్ చేయబోతున్నారనే టాక్ వినిపించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ రేంజ్ వేరే లెవల్ లో ఉంటుందని, మాస్ రాజా రికార్డు సృష్టిస్తారని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.కానీ ఇక్కడే ఒక ట్విస్ట్ ఉంది. బయట జరుగుతున్న ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదట. ఆరుగురు హీరోయిన్లు అనేది పూర్తిగా అవాస్తవం అని తేలిపోయింది. ఎవరో పనిగట్టుకుని పుట్టించిన పుకారు తప్ప, ఇందులో వాస్తవం లేదని ఇండస్ట్రీ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వార్త వినడానికి క్రేజీగా ఉన్నా, ప్రాక్టికల్ గా అలాంటి ప్రాజెక్ట్ ఏదీ పట్టాలెక్కడం లేదు. ఈ రూమర్ ఎంతలా వైరల్ అయ్యిందంటే, చివరికి దీనిపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. రవితేజ తర్వాతి ప్రాజెక్ట్ లో ఆరుగురు హీరోయిన్లు ఉన్నారనే వార్తలో వాస్తవం లేదని, ఆ ప్రచారం అంతా 'ఫేక్' అని మాస్ రాజా సన్నిహితులు తేల్చి చెప్పేశారు. దయచేసి ఇలాంటి నిరాధారమైన వార్తలను నమ్మవద్దని, స్ప్రెడ్ చేయవద్దని కోరారు. కథ డిమాండ్ మేరకు కాస్టింగ్ ఉంటుంది తప్ప, కేవలం గ్లామర్ కోసం ఇంతమందిని తీసుకోవడం లేదని అర్థమవుతోంది. ప్రస్తుతం రవితేజ కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోయే ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' పై ఫోకస్ పెట్టారు. ఈ సినిమాల షూటింగ్ లో రవితేజ బిజీగా ఉన్నారు. ఈ గ్యాప్ లో ఇలాంటి గాసిప్స్ రావడం చూసి హీరో కూడా నవ్వుకుని ఉంటారు. కాబట్టి ఫ్యాన్స్ ఈ ఆరుగురు భామల గోల గురించి ఆలోచించడం మానేసి, అఫీషియల్ అప్డేట్స్ కోసం వెయిట్ చేయడం మంచిది. అనవసరపు హైప్ క్రియేట్ చేసుకుని తర్వాత డిజప్పాయింట్ అవ్వడం కంటే, మేకర్స్ చెప్పే వరకు ఆగడమే బెటర్.

## అప్పట్లో శ్రీదేవి.. ఇప్పట్లో ధర్మేంద్ర.. మండిపడ్డ జాన్వీ కపూర్!



సినీ సెలబ్రిటీలు పబ్లిక్ ఫిగర్స్ కాబట్టి వీరికి సంబంధించిన ప్రతి విషయం కూడా ఇట్టే క్షణాల్లో వైరల్ అవుతూ ఉంటుంది. ముఖ్యంగా అది వారి వ్యక్తిగత జీవితమైనా లేదా కెరియర్ విషయాలైనా ఇలా ఏదైనా సరే.. ఇకపోతే సెలబ్రిటీలకు సంబంధించి పాజిటివ్ గా వార్తలు స్ప్రెడ్ అయితే ఎవరూ పెద్దగా పట్టించుకోరు. కానీ నెగటివ్ గా ఒక్క వార్త వచ్చినా సరే అది వేగంగా విస్తరించి.. అటు సెలబ్రిటీలను కూడా మరింత బాధకు గురి చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో కొంతమంది ఆకతాయిలు ఎలా ప్రవర్తిస్తున్నారు అంటే బ్రతికున్న వారిని కూడా చనిపోయినట్టు చిత్రీకరిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు కూడా తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల హీరో ధర్మేంద్ర విషయంలో కూడా ఇదే జరిగిన విషయం తెలిసిందే. ధర్మేంద్ర రెగ్యులర్ చెకప్ లో భాగంగా హాస్పిటల్ కి వెళ్లడంతో ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ మొదట వార్తలు వినిపించాయి. ఆ తర్వాత ఏకంగా చనిపోయారు అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు ప్రచారం చేశారు. దీనికి తోడు అటు సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియా ద్వారా తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీంతో ధర్మేంద్ర కూతురు మండిపడుతూ తన తండ్రి చనిపోలేదని క్షేమంగా ఉన్నారని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇకపోతే ధర్మేంద్ర నవంబర్ 24న పలు అనారోగ్య సమస్యలతో తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. బ్రతికుండగానే మరణించినట్లు ధృవీకరించి, ఆ కుటుంబ సభ్యులకు సోషల్ మీడియాలో కొంతమంది తీరని దుఃఖాన్ని మిగిలించారు. అయితే ఇదే విషయాన్ని తాజాగా దివంగత నటీమణి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ప్రస్తావిస్తూ.. తన తల్లిని కూడా గుర్తు చేసుకుంటూ.. సోషల్ మీడియా తీరుపై మండిపడింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె సోషల్ మీడియా తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఆమె మాట్లాడుతూ.." నా తల్లి శ్రీదేవి మరణం సమయంలో కూడా కొంతమంది సరదాగా మీమ్స్ వేయడం, విషయాన్ని వినోదంగా మార్చడం చూశాను. ఇటీవల ప్రముఖ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యం గురించి కూడా తప్పుడు వార్తలు, ఊహాగానాలు ప్రచారం చేస్తూ మీడియా అత్యుత్సాహం ప్రదర్శించింది. ఒకరి బాధ సోషల్ మీడియా వారికి సంతోషాన్ని కలిగిస్తోంది" అంటూ ఆమె విమర్శించింది. అంతేకాదు బ్రతికున్న వారిని చనిపోయినట్టు చిత్రీకరించడం పై మండిపడింది జాన్వీ కపూర్. మొత్తానికైతే అప్పుడు శ్రీదేవి ఇప్పుడు ధర్మేంద్ర అంటూ సోషల్ మీడియా తీరుపై మండిపడుతూ జాన్వీ చేసిన కామెంట్లు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. మరి ఇప్పటికైనా సోషల్ మీడియాలో కొంతమంది ఆకతాయిలు తమ తీరును మార్చుకుంటారేమో చూడాలి. జాన్వీ కపూర్ కెరియర్ విషయానికి వస్తే.. ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 27న విడుదల కాబోతోంది.

## సమంత పెళ్లి.. అట్రాక్షన్ గా నిలిచిన డైమండ్ రింగ్.. ఖరీదు, ప్రత్యేకతలు ఏంటంటే?



సమంత – రాజ్ నిడిమోరులు ఎట్టకేలకు ఊహాగానాలకు తెర దించుతూ డిసెంబర్ 1,2025న వివాహ బంధంలోకి అడుగు పెట్టారు.కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్లో ఉండే లింగ భైరవి అమ్మవారి సాక్షిగా భూత శుద్ధి ఆచారంలో వివాహం చేసుకున్నారు. ఆ ఫోటోలను సమంత ఇంస్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకోగా.. సమంత – రాజ్ నిడిమోరులకు సంబంధించిన పెళ్లి ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు సమంత కాసేపటి క్రితమే తన ఇంస్టాగ్రామ్ స్టేటస్ ద్వారా మరికొన్ని ఫోటోలను షేర్ చేసింది. అందులో తన చేతికి పెట్టుకున్న వెడ్డింగ్ డైమండ్ రింగ్ ను హైలెట్ చేస్తూ ఆ ఫోటోలు పంచుకుంది. దీంతో సోషల్ మీడియాలో చాలామంది సమంత పెట్టుకున్న రింగ్ గురించి తెలుసుకోవడానికి తెగ వెతికేస్తున్నారు.ఇకపోతే ఇప్పటివరకు చాలామంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకోవడం చూసాం. ఎంగేజ్మెంట్ రింగులు,వెడ్డింగ్ రింగులు పెట్టుకోవడం చూసాం. కానీ సమంత పెట్టుకున్న వెడ్డింగ్ రింగ్ ని లాంటి రింగ్ ను ఇప్పటివరకు ఏ సెలబ్రిటీ ధరించలేదు. ఇంతకీ సమంత చేతికి పెట్టుకున్న ఆ వెడ్డింగ్ రింగ్ స్పెషాలిటీ ఏంటి..? అనే విషయానికి వస్తే.. ఓ జ్యువెల్లరీ వ్యాపారి సమంత పెట్టుకున్న వెడ్డింగ్ రింగ్ కి సంబంధించిన విషయాలన్నీ బయటపెట్టారు. అంతేకాదు ఈ విషయాన్ని సమంత కూడా షేర్ చేసింది. ప్రముఖ ప్రెట్ జ్యువెల్లరీ వ్యాపారి అభిలాష బండారి మాట్లాడుతూ.. సమంత తన పెళ్లిలో ధరించిన వెడ్డింగ్ రింగ్ కి చాలా స్పెషాలిటీ ఉంది. ఆ రింగ్ మొఘల్ ల కాలంలో ఎక్కువగా వాడుకలో ఉండేది. ముఖ్యంగా తాజ్ మహల్ ని కట్టించిన షాజహాన్ భార్య ముంతాజ్ కి ఇలాంటి తరహా ఉంగరాలు అంటే చాలా ఇష్టం ఉండేదని చరిత్ర చెబుతుంది. సమంత తన చేతికి పెట్టుకున్న డైమండ్ రింగ్ పోట్రైట్ కట్ డైమండ్ రింగ్.. డైమండ్ ని ఒక షేపులో కట్ చేసి పలచటి గాజు పలకలా ఇష్టమైన షేపులో తయారుచేస్తారు. ఇక ఈ డైమండ్ రింగ్ తేజస్సు, బలం, స్వచ్ఛమైన స్వభావానికి ప్రతీకగా పిలుస్తారు. దీన్ని ఫస్ట్ టైం మొఘల్ ల కాలంలోనే తయారు చేశారు.ఇలాంటి వెడ్డింగ్ రింగులు ఈ జనరేషన్ లో చాలా అరుదుగా తయారు చేస్తారు" అంటూ ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు జ్యువెల్లరీ వ్యాపారి.. సమంత పెళ్లిలో సెంటరాఫ్ అట్రాక్షన్ గా మారిన ఈ వెడ్డింగ్ రింగ్ ఈ ఏడాది జనవరిలోనే సమంత చేతికి కనిపించింది. సమంత చేతికి ఉన్న ఈ రింగుతో కొన్ని ఫోటోలు కూడా సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com